పంట తెగుళ్లు, నివారణ చర్యలు

1. నారింజ, నిమ్మ, బత్తాయి, కమలా ఫలాలు ఏ జాతికి చెందినవి?

జ. నిమ్మ జాతికి

2. మనదేశంలో చీని పంట పండించే రాష్ట్రం?

జ. ఆంధ్రప్రదేశ్

3. చీని ఫలాల ద్వారా అతి చవగ్గా, సహజంగా లభించే విటమిన్?

జ. విటమిన్ సి.

4. చీనీ పంటలకు వచ్చే వైరస్ వ్యాధులు?

జ. ట్రిస్టిజ, మొసాయిక్, ఎల్లో కార్కీవీన్

5. ట్రిస్టిజ వ్యాధి వ్యాప్తి చెందే విధానం?

జ. ఎఫిడ్స్ అనే కీటకాల ద్వారా

6. ట్రిస్టిజ వ్యాధికి గురయ్యే మొక్క భాగాలు?

జ. ఆకులు, కొమ్మలు

7. ట్రిస్టిజ వ్యాధి రాకుండా ఎలా నివారించొచ్చు?

జ. వైరస్ లేని మొగ్గ అంట్లను వాడడం ద్వారా

8. మొజాయిక్ వ్యాధి వ్యాప్తి చెందే విధానం?

జ. వ్యాధి సోకిన భాగాల నుంచి

9. మొజాయిక్ వ్యాధిని ఎలా నివారించొచ్చు?

జ. వ్యాధి సోకిన భాగాలను తొలగించడం ద్వారా

10. ఎల్లో కార్కీవీన్ వ్యాధి వ్యాప్తి చెందే విధానం?

జ. కసీతా అనే పరాన్న జీవి ద్వారా

11. కాయలపై ఎత్తుపల్లాలు ఏర్పడడం ఏ వ్యాధి లక్షణం?

జ. ఎల్లో కార్కివీన్(yellow corkey vein)

12. నిమ్మలో గజ్జి తెగులు వ్యాధిని కలుగజేసే బాక్టీరియా ?

జ. జాంథోమోనాస్ సిట్రి

13. సిట్రస్ కాంకర్ వ్యాధి వేటి ద్వారా వ్యాప్తి చెందుతుంది?

జ. గాలి ద్వారా

14. నిమ్మ పండ్ల మీద పసుపు లేదా గోధుమ రంగు ఉబ్బెత్తులు ఏర్పడడం ఏ వ్యాధిలో కనపడుతుంది?

జ. సిట్రస్ కాంకర్

15. నిమ్మ గజ్జి తెగులు వ్యాధికి గురయ్యే భాగాలు?

జ. ఆకులు, పండ్లు

16. ఏ వ్యాధిలో కీటకం ఆకుల్లోని సున్నితమైన కణ జాల్లోకి చొచ్చుకొని పోయి వంకర టింకర సొరంగాలను ఏర్పరుస్తుంది?

జ. ఆకుముడత వ్యాధి

17. ఆకు ముడత వ్యాధి నివారణకు వాడే ఔషధం ?

జ. మోనో క్రోటోఫాస్

18. ఆకు తినే పురుగు నివారణకు వాడే ఔషధం ?

జ. మోనో క్రోటోఫాస్, మెటసీడ్

19. ఆకుల్లో, పుష్పాల్లో చిన్న రంధ్రాలు చేసి, వాటిలోని పోషకాలతో కూడిన రసాన్ని పీల్చే పురుగు?

జ. పేనుబంక పురుగు

20. ఏ కీటకం వల్ల తెగులు సోకిన మొక్క ఆకులు లేకుండా మోడుగా కనిపిస్తుంది?

జ. ఆకుతినే పురుగు

21. ద్రాక్ష మొక్కలను ఏ పద్ధతి ద్వారా వ్యాప్తి చేస్తారు?

జ. ఛేదనాల ద్వారా

22. ద్రాక్షలో డౌనిమల్ డ్యూ వ్యాధి దేని వల్ల కలుగుతుంది?

జ. శిలీంధ్రం

23. ద్రాక్షలో డౌనిమల్ డ్యూ వ్యాధి వ్యాప్తి చెందే విధానం?

జ. గాలి, కొనిడియా ద్వారా

24. ద్రాక్షలో వచ్చే డౌనిమల్ డ్యూ శాస్త్రీయ నామం?

జ. వైటిస్ వినిఫెర

25. కాండం చుట్టూ ఉంగరం మాదిరి బెరడును తొలచి ద్రాక్ష పంటకు వ్యాధిని కలుగజేసే కీటకం?

జ. పెద్ద కుమ్మరి పురుగు

26. ద్రాక్షలో వైన్ గర్టిల్ బీటిల్ వ్యాధిని కలుగ జేసేది?

జ. పెద్ద కుమ్మరి పురుగు

27. విప్పారని ఆకులపై రంధ్రాలు చేసి, లేత ఆకులను, పుష్పాలను, కొమ్మలను నాశనం చేసే కీటకం?

జ. కొమ్ముముట్టి కుమ్మరి పురుగు

28. సహజ ఎరువుల ద్వారా కొబ్బరి చెట్లపై దాడి చేసే కీటకం ?

జ. రైనోసిరాస్ బీటిల్

29. కొబ్బరిలో వైరస్ కలుగజేసే వ్యాధి ?

జ. కొబ్బరి వేరు విల్ట్

30. కీటక నాశకాలు మానవుడిలో ఏ వ్యవస్థపై ప్రభావం చూపుతాయి?

జ. నాడీ వ్యవస్థపై

31. కీటక నాశాలను చిమ్మడానికి ఎవరిని నియమించరాదు?

జ. చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు